| 9వ అధ్యాయము | | **Luke Chapter 9** |
|---|---|---|
| యేసు తన పన్నెండుమంది శిష్యులను పిలిచి సమస్త దయ్యముల మీద శక్తిని, అధికారమును, రోగములను స్వస్థపరచు వరమును వారికి అనుగ్రహించి | 1 | Then he **called** his twelve disciples together, and gave them power and authority over all devils, and to cure diseases. Matt 10:1 Mark 3:13, 6:7 Luke 6:13 |
| దేవుని రాజ్యమును ప్రకటించుటకును, రోగులను స్వస్థపరచుటకును, వారిని పంపెను. | 2 | And he **sent** them to **preach** the kingdom of God, and to heal the sick. Matt 10:5 Mark 6:7 Matt 10:7 |
| మరియు ఆయన వారితో – "ప్రయాణము కొరకు మీరు చేతి కర్రనైనను జాలెనైనను, రొట్టెనైనను వెండినైనను మరి దేనినైనను తీసుకొని పోవద్దు రెండుఅంగీలు ఉంచుకొన వద్దు | 3 | And he said unto them, ***Take nothing for your journey, neither staves, nor scrip, neither bread, neither money; neither have two coats apiece.*** **Matt 10:9-15 Mark 6:8-11** |
| మీరు ఏ యింట ప్రవేశింతురో ఆ యింటనే బసచేసి అక్కడనుండి బయలు దేరుడి. | 4 | ***And whatsoever house ye enter into, there abide, and thence depart.*** |
| మిమ్మును ఎవరు చేర్చుకొనరో ఆ పట్టణములో నుండి బయలుదేరు నప్పుడు వారి మీద సాక్ష్యముగా ఉండుటకు మీ పాదధూళి దులిపి వేయుడి" అని వారితో చెప్పెను. | 5 | ***And whosoever will not receive you, when ye go out of that city, shake off the very dust from your feet for a testimony against them.*** |
| వారు బయలుదేరి అంతటను సువార్త ప్రకటించుచు, రోగులను స్వస్థపరచుచు గ్రామములలో సంచరించిరి. | 6 | And they departed, and went through the towns, preaching the gospel, and healing every where. |
| చతుర్థాధిపతియైన హేరోదు జరిగిన కార్యములన్నిటిని గూర్చి విని, ఎటూ తోచకయుండెను. ఏలయనగా, కొందరు – యోహాను మృతులలోనుండి లేచెననియు, | 7 | Now **Herod** the tetrarch heard of all that was done by him: and he was perplexed, because that it was said of some, that **John** was risen from the dead; Matt 14:1, Mark 6:14 Matt 14:2, Matt 16:14, Mark 8:28, Luke 9:19 |
| కొందరు ఏలీయా కనబడెననియు, మరి కొందరు పూర్వకాలపు ప్రవక్త ఒకడు లేచెననియు చెప్పుకొనుచుండిరి. | 8 | And of some, that Elias had appeared; and of others, that one of the old prophets was risen again. |
| అప్పుడు హేరోదు నేను యోహాను తలకొట్టించితిని గదా ఎవని గూర్చి ఈ సంగతులను వినుచున్నానో అతడెవడో యని చెప్పి అట్టి వానిని చూడగోరెను. | 9 | And Herod said, John have I beheaded: but who is this, of whom I hear such things? And he desired to see him. |
| అపొస్తలులు తిరిగి వచ్చి, తాము చేసినవన్నియు ఆయనకు తెలియ జేయగా, ఆయన వారిని వెంటబెట్టుకొని బేత్సయిదా అను ఊరికి ఏకాంతముగా వెళ్ళెను. | 10 | And the apostles, when they were returned, told him all that they had done. And he took them, and **went** aside privately into a desert place belonging to the city called Bethsaida. Matt 10:23, Matt 12:15, Matt 14:13, Mark 3:7, Mark 6:32, John 6:1 |
| జన సమూహములు అది తెలిసికొని ఆయనను వెంబడింపగా, ఆయన వారిని చేర్చుకొని దేవుని రాజ్యమును గూర్చి వారితో మాటలాడుచు, స్వస్థత కావలసినవారిని స్వస్థపరచెను. | 11 | And the people, when they knew it, followed him: and he received them, and spake unto them of the kingdom of God, and healed them that had need of healing. |
| సూర్యాస్తమయము అగుచున్న సమయములో పన్నెండుమంది శిష్యులు వచ్చి – మనమీ అరణ్యములోనున్నాము గనుక చుట్టుపక్కల నున్న గ్రామములకును పల్లెలకును వెళ్ళి బసచూసుకొని ఆహారము సంపాదించు కొనునట్లు జన సమూములను పంపివేయుమని ఆయనతో చెప్పిరి. | 12 | And when the day began to wear away, then came the twelve, and said unto him, Send the multitude away, that they may go into the towns and country round about, and lodge, and get victuals: for we are here in a desert place. |
| ఆయన– "మీరే వారికి భోజనము పెట్టుడి" అని వారితో చెప్పగా, వారు – మన యొద్ద ఐదు రొట్టెలును రెండు చేపలును తప్ప మరేమియు లేదు. మేము పోయి ఈ ప్రజలందరి కొరకు భోజన పదార్థములు కొని తెద్దుమా అని అడిగిరి. | 13 | But he said unto them, ***Give ye them to eat.*** And they said, We have no more but five loaves and two fishes; except we should go and buy meat for all this people. |
| వచ్చినవారు సుమారు ఐదు వేలమంది పురుషులు. ఆయన–"వారిని యేబదేసిమందిని చొప్పున పంక్తులు తీర్చి కూర్చుండ బెట్టుము" | 14 | For they were about five thousand men. And he said to his disciples, ***Make them sit down by fifties in a company.*** |
| అని శిష్యులతో చెప్పగా వారాలాగున చేసి అందరిని కూర్చుండబెట్టిరి. | 15 | And they did so, and made them all sit down. |

| | | |
|---|---|---|
| అంతట ఆయన ఆ ఐదు రొట్టెలను రెండు చిన్న చేపలను ఎత్తికొని ఆకాశము వైపు కన్నులెత్తి వాటిని ఆశీర్వదించి, విరిచి జనసమూహ మునకు వడ్డించుటకై శిష్యులకిచ్చెను. | 16 | Then he took the five loaves and the two fishes, and looking up to heaven, he blessed them, and brake, and gave to the disciples to set before the multitude. |
| వారందరును తిని తృప్తి పొందిన తరువాత మిగిలిన ముక్కలు పన్నెండు గంపల కెత్తిరి. | 17 | And they did eat, and were all filled: and there was taken up of fragments that remained to them twelve baskets. |
| ఒకప్పుడాయన ఒంటరిగా ప్రార్థన చేయుచుండగా ఆయన శిష్యులు ఆయన యొద్ద నుండిరి. యేసు - "నేనెవరనని ప్రజలు చెప్పుకొనుచున్నారు?" అని వారి నడుగగా, | 18 | And it came to pass, as he was alone praying, his disciples were with him: and he asked them, saying, ***Whom say the people that I am?*** Matt 16:13, Mark 8:27 |
| వారు కొందరు బాప్తిస్మమిచ్చు యోహాను అనియు, కొందరు ఏలీయా యనియు, మరి కొందరు పూర్వకాల ప్రవక్త ఒకడు లేచెననియు చెప్పుకొనుచున్నారనిరి. | 19 | They answering said, **John** the Baptist; but some say, Elias; and others say, that one of the old prophets is risen again. Matt 14:2, Matt 16:14, Mark 8:28, Luke 9:7 |
| అందుకాయన- "మీరైతే నేనెవడనని చెప్పుకొనుచున్నారు" అని అడుగగా, పేతురు - నీవు దేవుని క్రీస్తువనెను. | 20 | He said unto them, ***But whom say ye that I am?*** Peter answering said, The **Christ** of God. |
| ఆయన "ఇది ఎవరితోను చెప్పవద్దు" అని వారికి ఖండితముగా ఆజ్ఞాపించి, | 21 | And he straitly charged them, and commanded them to tell no man that thing; |
| "మనుష్య కుమారుడు బహుశ్రమలు పొంది పెద్దల చేతను ప్రధాన యాజకుల చేతను, శాస్త్రుల చేతను విసర్జింపబడి, చంపబడి, మూడవ దినమున లేచుట అగత్యము" అని చెప్పెను. | 22 | Saying, ***The Son of man must suffer many things, and be rejected of the elders and chief priests and scribes, and be slain, and be raised the third day.*** Matt 16:21, 17:23, 20:19, Mark 8:31, 9:31, 10:34, Luke 18:33, 24:7 Matt 16:21, Matt 17:23, Matt 20:19, Matt 26:61, Matt 27:63, Mark 8:31, Mark 10:34, Luke 18:33, Luke 24:7, John 2:19 |
| మరియు ఆయన వారినందరిని ఉద్దేశించి "ఎవడైనను నన్ను వెంబడింపగోరిన యెడల తన్ను తాను ఉపేక్షించుకొని ప్రతిదినము తన సిలువ నెత్తుకొని, నన్ను వెంబడింపవలెను. | 23 | And he said to them all, ***If any man will come after me, let him deny himself, and take up his cross daily, and follow me.*** **Matt 10:38, Matt 16:24, Mark 8:34** |
| తన ప్రాణమును రక్షించుకొన గోరువాడు దానిని పోగొట్టుకొనును నా నిమిత్తమై తన ప్రాణమును పోగొట్టు కొనువాడు దానిని రక్షించుకొనును. ఒకడు లోకమంతయు | 24 | ***For whosoever will save his life shall lose it: but whosoever will lose his life for my sake, the same shall save it.*** |
| సంపాదించుకొని తన్ను తాను పోగొట్టుకొనిన యెడల లేక నష్టపరచుకొనిన యెడల వాని కేమి ప్రయోజనము? | 25 | ***For what is a man advantaged, if he gain the whole world, and lose himself, or be cast away?*** |
| నన్ను గూర్చియు నా మాటలను గూర్చియు సిగ్గుపడు వాడెవడో వాని గూర్చి మనుష్య కుమారుడు తనకును, తన తండ్రికిని పరిశుద్ధ దూతలకును కలిగియున్న మహిమతో వచ్చునప్పుడు సిగ్గుపడును. | 26 | ***For whosoever shall be ashamed of me and of my words, of him shall the Son of man be ashamed, when he shall come in his own glory, and in his Father's, and of the holy angels.*** **Matt 10:33, Mark 8:38, 2 Tim 2:12** |
| ఇక్కడ నిలిచియున్న వారిలో కొందరు దేవుని రాజ్యమును చూచువరకు మరణము రుచి చూడరని నేను మీతో నిజముగా చెప్పుచున్నాను" అనెను. | 27 | ***But I tell you of a truth, there be some standing here, which shall not taste of death, till they see the kingdom of God.*** **Matt 10:23, Matt 16:28, Mark 9:1** |
| ఈ మాటలు చెప్పినది మొదలుకొని రమారమి ఎనిమిది దినముల తరువాత ఆయన పేతురును, యోహానును, యాకోబును వెంట బెట్టుకొని ప్రార్థన చేయుటకు ఒక కొండ ఎక్కెను. | 28 | **And** it came to pass about an eight days after these sayings, he took Peter and John and James, and went up into a **mountain** to pray. Matt 17:1, Mark 9:2 Matt 5:1 Mark 3:13 John 6:3, 15 |
| ఆయన ప్రార్థించుచుండగా ఆయన ముఖ రూపము మారెను. ఆయన దుస్తులు తెల్లగా నిగ నిగ లాడుచుండెను. | 29 | And as he prayed, the fashion of his countenance was altered, and his raiment was white and glistering. |
| దగదగలాడు తేజస్సుతో మరి ఇద్దరు పురుషులు ఆయనతో మాటలాడుచుండిరి. వారిద్దరు మోషే మరియు ఏలీయాలు. | 30 | And, behold, there talked with him two men, which were Moses and Elias: |
| వారు మహిమతో కనబడి యెరూషలేములో ఆయన నెరవేర్చబోవు నిర్గమమును గూర్చి | 31 | Who appeared in glory, and spake of his decease which he should accomplish at Jerusalem. |

| | | |
|---|---|---|
| మాటలాడుచుండిరి. | | |
| పేతురును మిగిలిన వారును నిద్ర మత్తులోనుండిరి. వారు మేల్కొన్నప్పుడు ఆయన మహిమ తేజస్సును ఆయనతో కూడా తేజస్సుతో నున్న ఇద్దరు పురుషులను చూచిరి. | **32** | But Peter and they that were with him were heavy with sleep: and when they were awake, they saw his glory, and the two men that stood with him. |
| ఆ యిద్దరు పురుషులు వెళ్ళిపోవుచుండగా, పేతురు యేసుతో - ఏలినవాడా, మన మిక్కడ వుండుట మంచిది, నీకొకటి, మోషే కొకటి, ఏలీయా కొకటి ముగ్గురికిని మూడు పర్ణశాలలు మేమిక్కడ కట్టుదుమని తాను చెప్పుచున్నదేమిటో తనకు తెలియకుండనే చెప్పెను. | **33** | And it came to pass, as they departed from him, Peter said unto Jesus, Master, it is good for us to be here: and let us make three tabernacles; one for thee, and one for Moses, and one for Elias: not knowing what he said. |
| అతడీలాగు మాటలాడుచుండగా మేఘమొకటి వచ్చి వారిని కమ్మెను మేఘము వారిని కప్పినప్పుడు శిష్యులు భయపడిరి. | **34** | While he thus spake, there came a cloud, and overshadowed them: and they feared as they entered into the cloud. |
| ఆ మేఘములో నుండి ఒక స్వరము "ఈయన నేనేర్పరచుకొనిన నా కుమారుడు -ఈయన మాట వినుడి" అని ఒక శబ్దము వినిపించెను. | **35** | And there came a voice out of the cloud, saying, **This** is my beloved Son: hear him. Matt 17:5, Mark 9:7, 2nd Pet 1:17 |
| ఆ శబ్దము వచ్చిన తరువాత అక్కడ వారికి యేసు మాత్రమే కనిపించెను. తాము చూచిన ఈ సంగతులను శిష్యులు చాలాకాలము వరకు ఎవరికిని చెప్పలేదు. | **36** | And when the voice was past, Jesus was found alone. And they kept it close, and told no man in those days any of those things which they had seen. |
| మరునాడు వారు ఆ కొండ దిగి వచ్చినప్పుడు బహు జన సమూహములుఆయనకుఎదురుగావచ్చెను. | **37** | And it came to pass, that on the next day, **when** they were come down from the hill, much people met him. Matt 17:14 |
| ఆసమూహములో నొకడు- బోధకుడా, నా కుమారుని కటాక్షించుమని నిన్ను వేడుకొనుచున్నాను. వాడు నాకొక్కడే కుమారుడు, | **38** | And, behold, a man of the company cried out, saying, Master, I beseech thee, look upon my son: for he is mine only child. |
| ఒక దయ్యము వచ్చి వానిని ఆవరిస్తుంది, ఆ సమయములో వాడు బిగ్గరగా కేకలు వేయుచు, నురుగుకారునట్లు అది వానిని విలవిల లాడించుచు గాయపరచుచు వానిని వదలి వదల కుండును. | **39** | And, lo, a spirit taketh him, and he suddenly crieth out; and it teareth him that he foameth again, and bruising him hardly departeth from him. |
| దానిని వెళ్ళగొట్టుడని నీ శిష్యులను అడిగితిని కాని వారి చేత కాలేదని ఆయనకు మొర్రపెట్టుకొనెను. | **40** | And I besought thy disciples to cast him out; and they could not. |
| అందుకు యేసు- "విశ్వాసము లేని మూర్ఖ తరమువారలారా, నేనెంతకాలము మీతో కూడా నుండి మిమ్మును సహింతును? నీ కుమారుని ఇక్కడకు తీసుకొని రమ్ము" అనెను. | **41** | And Jesus answering said, ***O faithless and perverse generation, how long shall I be with you, and suffer you? Bring thy son hither.*** |
| వాడు వచ్చుచుండగా ఆ దయ్యము వానిని పడద్రోసి విలవిలలాడించెను యేసు ఆ అపవిత్రాత్మను గద్దించి బాలుని స్వస్థపరచి వాని తండ్రి కప్పగించెను. | **42** | And as he was yet a coming, the devil threw him down, and tare him. And Jesus rebuked the unclean spirit, and healed the child, and delivered him again to his father. |
| కనుక దేవుని మహిమను చూచి అందరు ఆశ్చర్యపడిరి. ఆయన చేసిన కార్యములను చూచి అందరు ఆశ్చర్యపడు చుండగా, | **43** | And they were all amazed at the mighty power of God. But while they wondered every one at all things which Jesus did, he said unto his disciples, |
| ఆయన- "ఈ మాటలు మీ చెవులలో నాట నీయుడి. మనుష్య కుమారుడు మనుష్యుల చేతికి అప్పగింప బడబోవుచున్నాడు" అని తన శిష్యులతో చెప్పెను. | **44** | ***Let these sayings sink down into your ears: for the Son of man shall be delivered into the hands of men.*** |
| అయితే వారాయన మాట గ్రహింపకుండునట్లు వారికది మరుగు చేయబడెను గనుక వారు దానిని తెలిసికొనలేదు మరియు ఆ మాటను గూర్చి ఆయనను వివరములడుగుటకు వారికి ధైర్యము చాలలేదు. | **45** | But they understood not this saying, and it was hid from them, that they perceived it not: and they feared to ask him of that saying. |
| తమలో ఎవడు గొప్పవాడో అని వారిలో తర్కము పుట్టగా, | **46** | Then there arose a reasoning among them, which of them should be **greatest**. Matt 18:1, Mark 9:34, Luke 22:24 |
| యేసు వారి హృదయాలోచననెరిగి ఒక చిన్నబిడ్డను తీసుకొని తన యొద్ద నిలువబెట్టి | **47** | And Jesus, **perceiving** the thought of their heart, took a child, and set him by him, Psa 139:2, Matt 9:4, Matt 12:15, Matt 12:25, Mark 12:15, Luke 5:22, Luke 6:8, Luke 11:17, Heb 4:13 |
| "ఈ చిన్న బిడ్డను నా పేరట చేర్చుకొనువాడు నన్ను చేర్చుకొనును. నన్ను | **48** | And said unto them, ***Whosoever shall receive this*** |

| | | |
|---|---|---|
| చేర్చుకొనువాడు నన్ను పంపినవానిని చేర్చుకొనును. మీ అందరిలో ఎవడు అత్యల్పుడై యుండునో వాడే గొప్పవాడు" అని వారితో చెప్పెను. | | ***child in my name receiveth me: and whosoever shall receive me receiveth him that sent me: for he that is least among you all, the same shall be great.*** **Matt 10:40**, John 12:44, Galatians 4:14 |
| యోహాను -ఏలినవాడా, ఎవడో ఒకడు నీ పేరిట దయ్యములను వెళ్ళగొట్టగా మేము చూచితిమి వాడు మనలను వెంబడించు వాడు కాడు గనుక వానిని ఆటంక పరచితిమని చెప్పెను. | **49** | And John answered and said, Master, we saw one casting out devils in thy name; and we forbad him, because he followeth not with us. |
| అందుకు యేసు – "మీరు వానిని ఆటంక పరచకుడి మీకు విరోధి కానివాడు మీ పక్షమున ఉన్నవాడే" అని చెప్పెను. | **50** | And Jesus said unto him, ***Forbid him not: for he that is not against us is for us.*** |
| ఆయన పరమునకు చేర్చుకొనబడు దినములు పరిపూర్ణమగు చున్నప్పుడు, ఆయన యెరూషలేముకు వెళ్ళుటకు | **51** | And it came to pass, when the time was come that he should be received up, he stedfastly set his face to go to Jerusalem, |
| మనస్సు స్థిరపరచుకొని తన కంటె ముందుగా దూతలను పంపెను. వారు వెళ్ళి ఆయనకు బస సిద్ధము చేయవలెనని సమరయుల యొక గ్రామములో ప్రవేశించిరి గాని, | **52** | And sent messengers before his face: and they went, and entered into a village of the Samaritans, to make ready for him. |
| ఆయన యెరూషలేమునకు వెళ్ళ నభిముఖుడైన కారణముచేత వారాయనను చేర్చుకొనలేదు. | **53** | And they did not receive him, because his face was as though he would go to Jerusalem. |
| శిష్యులైన యోహానును, యాకోబును అది చూచి – ప్రభువా, ఏలీయా చేసినట్లు ఆకాశము నుండి అగ్ని దిగి వీరిని నాశనము చేయునట్లు మేమాజ్ఞాపించుట నీ కిష్టమా? అని | **54** | And when his disciples James and John saw this, they said, Lord, wilt thou that we command fire to come down from heaven, and consume them, even as Elias did? |
| అడుగగా, ఆయన వారి తట్టు తిరిగి "మీరేలాటి మనుష్యులు? | **55** | But he turned, and rebuked them, and said, ***Ye know not what manner of spirit ye are of.*** |
| మనుష్య కుమారుడు మనుష్యుల ప్రాణములను రక్షించుటకే గాని నశింప జేయుటకు రాలేదు" అని గద్దించెను. అంతట వారు మరియొక గ్రామమునకు వెళ్ళిరి. | **56** | ***For the Son of man is not come to destroy men's lives, but to save them.*** And they went to another village. |
| వారు మార్గమున వెళ్ళుచుండగా ఒకడు – నీ వెక్కడికి వెళ్ళినను నీ వెంట వచ్చెదనని ఆయనతో చెప్పెను. | **57** | And it came to pass, that, as they went in the way, a certain man said unto him, Lord, I will **follow** thee whithersoever thou goest. Matt 8:19 |
| అందుకు యేసు– "నక్కలకు బొరియలును, ఆకాశ పక్షులకు నివాసములును కలవు గాని మనుష్య కుమారునికి తల వాల్చుకొనుట కైనను స్థలము లేదు" అని అతనితో చెప్పెను. | **58** | And Jesus said unto him, ***Foxes have holes, and birds of the air have nests; but the Son of man hath not where to lay his head.*** |
| ఆయన మరి యొకనితో "నా వెంట రమ్ము" అని చెప్పెను, అతడు– నేను వెళ్ళి మొదట నా తండ్రిని పాతి పెట్టి వచ్చుటకు సెలవిమ్మని మనవిచేసెను. అందుకాయన– | **59** | And he said unto **another**, ***Follow me.*** But he said, Lord, suffer me first to go and bury my father. Matt 8:21 |
| "మృతులు తమ మృతులను పాతి పెట్టుకొన నిమ్ము నీవు వెళ్ళి దేవునిరాజ్యమును ప్రకటింపుము" అని వానితో చెప్పెను. | **60** | Jesus said unto him, ***Let the dead bury their dead: but go thou and preach the kingdom of God.*** |
| మరియొకడు – ప్రభువా, నీ వెంట వచ్చెదను గాని నా యింటనున్న వారి యొద్ద సెలవు తీసుకొని వచ్చుటకు మొదట నాకు సెలవిమ్మని అడుగగా, యేసు వానితో – | **61** | And another also said, Lord, I will follow thee; but let me first go bid them farewell, which are at home at my house. |
| "నాగటి మీద చెయ్యి పెట్టి వెనుక తట్టు చూచు వాడెవ్వడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాడు" అని చెప్పెను. | **62** | And Jesus said unto him, ***No man, having put his hand to the plough, and looking back, is fit for the kingdom of God.*** |